# 70- ఉచ్చరించుటకు నివారించబడిన పలుకులు

عن أبي هريرة ﷺ قال: قال رسول الله ﷺ: **((لا تسبّوا الدهر، فإن الله هو الدهر))**

ప్రవక్త ﷺ ఉపదేశించారని, అబూ హురైర రజియల్లాహు అన్హు ఉల్లేఖించారుః **"కాలాన్ని దూషించకండి. నిశ్చయంగా కాలం అల్లాహ్ యే"**. (ముస్లిం).

عن حذيفة ﷺ أن النبي ﷺ قال: **((لا تقولوا: ما شاء الله وشاء فلان، قولوا: ما شاء الله ثم فلان))**

ప్రవక్త ﷺ ఉపదేశించారని, హుజైఫా రజియల్లాహు అన్హు ఉల్లేఖించారుః **"అల్లాహ్ మరియు ఫలాన వ్యక్తి ఇష్ట ప్రకారం అని అనకండి. అల్లాహ్ ఇష్ట ప్రకారం, మళ్ళీ ఫలానా వ్యక్తి ఇష్టప్రకారం అని అనండి"**. (అహ్మద్).

عن طفيل بن سَخْبَرَة ﷺ أن رسول الله ﷺ قال: **(( لا تقولوا ما شاء اللهُ وما شاء محمدٌ))**

ప్రవక్త ﷺ ఉపదేశించారని, తుఫైల్ బిన్ సఖ్ బర ﷺ ఉల్లేఖించారుః **"అల్లాహ్ మరియు ముహమ్మద్ ﷺ కోరినట్లు అని అనకండి"**. (అహ్మద్).

## విశేషాలుః

1- కాలాన్ని దూషించుట నివారించబడింది.

2- అల్లాహ్ మరియు ఫలానా వ్యక్తి ఇష్టప్రకారం అని అనుట నివారించబడింది. అల్లాహ్ కోరినట్లు మళ్ళీ మనిషి కోరినట్లు అనాలి.